# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 23 జనవరి, 2023.

**శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ గారికి,**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షునికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**ప్రియ మిత్రమా!**

ఈరోజు జరుగుతున్న రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం సదస్సుకు నేను హాజరు కాలేకపోతున్నందుకు విచారిస్తున్నాను. విధులు, నిధులు లేక నిర్వీర్యమవుతున్న స్థానిక సంస్థలను రాజ్యాంగ బద్దంగా బలపర్చాలని సర్పంచ్‌లు సాగిస్తున్న ఆందోళన చాలా న్యాయబద్ధమైంది. సిపిఐ(యం) దీనికి పూర్తి మద్దతునిస్తున్నది. మన రాష్ట్రానికి ద్రోహం చేసి, స్థానిక సంస్థల అధికారాలను హరిస్తున్న బిజెపితో వేదిక పంచుకోవడం మాకు సాధ్యం కాదు.

స్థానిక సంస్థలను బలోపేతం చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది కేరళ, బెంగాల్, త్రిపురలలోని వామపక్ష ప్రభుత్వాలన్న సంగతి మీకు తెలుసు. 73,74 రాజ్యాంగ సవరణకు కూడా వామపక్ష ప్రభుత్వాల ఒత్తిడే కారణం. మన రాష్ట్రంలో చిరకాలంగా స్థానిక సంస్థలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ప్రస్తుతం అవి అనాధలుగా మిగిలిపోయాయి.

మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేస్తున్నది. స్థానిక సంస్థలకు చట్టబద్దంగా ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయడం లేదు. అధికారాలన్నింటినీ కేంద్రీకృతం చేస్తున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారాలన్నింటినీ కేంద్రీకరించి స్థానిక సంస్థల ఊపిరి తీస్తున్నది. గత స్థానిక ఎన్నికల తరువాత పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా ఎండపెడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాను.

తక్షణం స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. మీ సదస్సు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆందోళనకు సంఘీభావం తెలియజేస్తున్నాను.

అభినందనలతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి